# కరువైతే మాత్రం?

శ్రీ కవికొండల వెంకటరావు.

భార్య:-అలా లఘువుగా భోంచేస్తున్నారేం?
భర్త:-కరువుకాలం కాదుటే!

భార్య:-కరువుకాలం అయితేమాత్రం కడుపు తప్పుతుందండీ?

★

తల్లి:-ఆవూ ఎముకలపోగే, దూడా ఎముకలపోగే కాఫీలోకి పాలెలాగో?

పిల్లడు:-ఎముకలు పొడిచేసి, ఎముకలపొడి పోకపాలు, కాఫీపొడి పోకపాలూ పోసిచూస్తే!

★

వయస్యుడు:-ఆమె హృదయం చాలా విశాలమైంది.
ప్రేమభిక్షువు:-నా అక్షయపాత్ర కన్నానా?

★

ఓ స్త్రీ:-నీ అభిప్రాయం ఏమిటోగాని వోవిడా- మగాడి ప్రేమ వుత్తిగుడ్డిప్రేమో!

రెండో స్త్రీ:-నాకా సంగతి కనిపెట్టేందుకు ఎప్పుడూ వెల్తుర్లో అవకాశం చిక్కలేదో! నన్ను ప్రేమించిన వాళ్లంతా చీకట్లోనే ప్రేమించారు యీదాకాను.

★

పెనిమిటి:-మంచి గంధమేనా ఇది?

పెండ్లాం:-ఆ! బిందెడు మంచినీళ్లోసి తీసాను సానంతా అరిగేలాగు! మీా కెందుకా సంశయం?

పెనిమిటి:-అబ్బే ఏదో చెక్కకూడా అరిగినట్టుంటేను!

పెండ్లాం:-ఉందేమో! ఎవరుచూచారు! మంచినీళ్ళల్లో గాని వో పోకచెక్క పడిందేమో!

★

ప్రియుడు:-టాకీసులో ముద్దెట్టుకున్నా వినిపిస్తుంది సుమండీ! నేను మాట్లాడ్డంమట్టుకే అని అనుకునీ దాన్ని.

ప్రియురాలు:-ముద్దుకూడా ఓ విధమైన స్పీచ్చేగా! we understand each other by kissing.